క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



దేవేందర్

చౌటుప్పల్ : చౌటుప్పల్ సీఐగా దేవేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్సైలు స్వాగతం పలికారు. శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు.

స్రిగ్ధా కాలనీ కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : పట్టణంలోని స్రిగ్ధా కాలనీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొబ్బల లక్ష్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బోరెడ్డి సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎలుగల రాజయ్య, బొక్క రాంబాయి, కోశాధికారిగా కోకల భిక్షపతి, సంయుక్త కార్యదర్శులుగా లింగాల శ్రీనివాస్ రెడ్డి, మద్దెల రఘుపతి, కార్యవర్గ సభ్యులుగా అనురాధ, వెంకట్ రెడ్డి, ప్రవీణ్, గిరి, యాదగిరి, ప్రభాకర్ రెడ్డి, రాంరెడ్డి, బాలరాజు, ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జంపాల అంజయ్య, బొబ్బల రాంచంద్రా రెడ్డి, దిడ్డి బాలాజీ, అక్కెనపల్లి వాసుదేవ రావు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు సన్మానించారు.

జనసేన పార్టీ మండల కమిటీ..

రామన్నపేట : జనసేన పార్టీ రామన్నపేట మండల కమిటీని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డీనేటర్ చెర్కుపల్లి రామలింగయ్య మంగళవారం ప్రకటించారు. అధ్యక్షుడిగా గండికోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, తూడి సంజయ్, ప్రధాన కార్యదర్శిగా రవ్వ శ్రవన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కందుల మణి, బండ్ల హరీష్, చేగూరి పవన్, సహాయ కార్యదర్శులుగా గుర్రం మహేష్, గండికోట రాకేష్, సభ్యులుగా తాటిపాముల ప్రకాష్, శివ, వినయ్, దృవకుమార్, మిర్యాల రామ్మూర్తి, పుల్కరం లింగస్వామిని ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్‌గా గణేష్

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ తుడుం గణేష్‌మాదిగను నియామిస్తూ ఎమ్మార్పీస్ జిల్లా ఇన్‌చార్జ్ తాటికాయల నరేందర్‌మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మధు, జయరాజు, కిష్టయ్య, రాజు, యాదగిరి, శ్రీరాములు నవీన్, నరేందర్, గణేష్ పాల్గొన్నారు.

మాతృమూర్తి పురస్కారాల అందజేత

చౌటుప్పల్: సివియర్ డిసేబిలిటీ వెల్ఫేర్ సొసైటీ 10వ వార్షికోత్సవాన్ని సోమవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సేవ చేస్తున్న తల్లిదండ్రులు, భార్యాభర్తలకు మాతృమూర్తి పురస్కారాలు అందజేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఒక్కొక్కరికి రూ.2వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ, అరికపూడి రఘు, సంపత్‌కుమార్, వాసు, రాంబాబు, దశరథ, శ్రీనివాస్‌చారి, ప్రకాష్, నాగరాజు, యా దయ్య, రవికుమార్, సాయి, సుధాకర్, శోభ, శాంతి పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల ఫర్టిలైజర్ షాపులను సోమవారం మండల వ్యవసాయాధికారి దీప్తి తనిఖీ చేశారు. లైసెన్స్ లేకుండా విత్తనాలను విక్రయించరాదని ఆమె సూ చించారు. ఆమె వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

కుక్కను తప్పించబోయి ఇటుకలోడు ట్రాక్టర్ బోల్తా

అడ్డగూడూరు : కుక్కను తప్పించబోయిన ఇటుక ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ఘటన సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం నుంచి అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామానికి ఇద్దరు వ్యక్తులు ట్రాక్టర్‌లో ఇటుకలోడుతో వస్తున్నారు. మార్గ మధ్యలో అడ్డగూడూరులోని శ్మశాన వాటిక సమీపంలోకి రాగానే కుక్క అడ్డుగా వచ్చింది. దానిని తప్పించే క్రమంలో ఇటుకలోడు ట్రాక్టర్ బోల్తాపడింది. ప్రమాదంలో ట్రాక్టర్‌పై ఉన్న ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి.

పలువురికి ఆర్థికసాయం

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామం జెడ్పీ హై స్కూల్ 1993–94 బ్యాచ్‌కు చెందిన కుర్మిళ్ల సురేందర్ గౌడ్ కుమారుడు గౌతమ్‌కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. సురేందర్ గౌడ్ చిన్ననాటి స్నేహితులు సోమవారం రూ. 50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు చంద్రమౌళి, మాధవరెడ్డి,దేశెట్టి సంజీవ, మధుసూధన్,దయాకర చారి, శ్రీశైలం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన మేకల అంజయ్య కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, శివమల్లయ్య, సత్తయ్య, బాలయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన బొడ్డు నాగయ్య–లక్ష్మీ దంపతులు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని సోమవారం టీపీసీసీ సీనియర్ నాయకుడు అన్నెపర్తి జ్ఞాన సుందర్ పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కోటమర్తి సర్పంచ్ చిప్పలపల్లి బాలు, సోమనారాయణ, వల్లంభట్ల రంవీదర్ రావు పాల్గొన్నారు.

ఇది బెల్టుషాపు కాదు..మద్యం అమ్మబడదు

- కూల్‌డ్రింక్స్ షాపుల పేరుతో బెల్టుషాపులు నడిపిస్తున్న వైనం
- పట్టించుకోని పోలీస్, ఎక్సైజ్ అధికారులు
- కేవలం కూల్ డ్రింక్స్ మాత్రమే విక్రయించే వ్యాపారులకు తప్పని ఇబ్బందులు
- బెల్టుషాపు కాదని బోర్డులు ఏర్పాటు చేసుకుంటున్న చిరువ్యాపారులు



మోత్కూరు : ఓ కూల్ డ్రింక్ షాపు ఎదుట ఇది బెల్ట్ షాపు కాదని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో విచ్చల విడిగా బెల్ట్ షాపులు ఏర్పడుతున్నాయి. కూల్‌డ్రింక్స్ షాపుల పేరుతో బెల్ట్‌షాపులు నడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో కేవలం కూల్ డ్రింక్స్ మాత్రమే విక్రయించే షాపుల యజమానులకు ఇబ్బందులు తప్పడం లేదు. కూల్ డ్రింక్ షాపునకు రోజూ పలువురు వచ్చి మద్యం ఉందా అని అడుగుతుండడం తో విసిగిన కొంతమంది యజమానులు తమ దుకాణాల ఎదుట ఇది బెల్ట్ షాపు కాదు.. ఇక్కడ మద్యం అమ్మబడదు అని బోర్డులు ఏర్పాటు చేసుకుంటున్నారంటే మున్సిపాలిటీ పరిధిలో బెల్ట్ షాపులు ఏవిధంగా నడుస్తున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. బెల్ట్‌షాపులపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్ట్ షాపులు..

పట్టణంలో సుమారు 100కు పైగానే బెల్టు షాపులు నడుస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ బెల్టు షాపులు ప్రధాన రహదారికి ఇరువైపులా భువనగిరి రోడ్డు, చెరువు కట్ట, బస్టాండ్ దగ్గర, బజార్లలోని నివాస గృహాల మద్య ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా వెలిశాయి. కూల్‌డ్రింక్స్, కిరాణం షాపుల పేరుతో అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి దాటాక మద్యం అమ్ముతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాని పలువురు ఆరోపిస్తున్నారు. మద్యం తాగి వీధుల్లో మద్యంబాబెలె చేసే న్యూసెన్స్ అంతా, ఇంతా కాదు. నివాస గృహల మద్య మల, మూత్రాల విసర్జన చేస్తుండడంతో ఆయా కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. అధికారుల అండదండలతోనే బెల్ట్‌షాపుల నడుస్తున్నాయని పలువురు బహిరంగగానే చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు మద్యం దుకాణాలతో పాటు బెల్టు షాపుల వద్ద నెలవారి మామూళ్లు వసూలు చేస్తూ వారికి అండగా నిలిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. పరిస్థితి ఇలానే కొనసాగితే ప్రతి ఇంటి ఎదుట ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పరిస్థితి రాకముందే ఉన్నతాధికారులు స్పందించి బెల్టుషాపులను అరికట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

కేసులు నమోదు చేస్తాం

మున్సిపల్ కేంద్రంలో బెల్టు షాపుల నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నాం. రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేపడతాం. బెల్టు షాపుల నిర్వాహిస్తే కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతాం.

– చంద్రశేఖర్, ఎక్సైజ్ సీఐ, మోత్కూరు

సమాధానం చెప్పలేక బోర్డు ఏర్పాటు చేశా



మోత్కూరు చెరువు కట్ట దగ్గర కూల్ డ్రింక్ షాపు నిర్వహిస్తున్నాను. పట్టణంలో కొందరు కూల్‌డ్రింక్ షాపుల పేరుతో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. మాది కూడా కూల్ డ్రింక్ షాపు కావడంతో మద్యంబాబులు వచ్చి మద్యం కావాలని ఇబ్బందికి గురి చేస్తున్నారు. ఇక్కడ మద్యం దొరకదని ప్రతి రోజు చెప్పాల్సి వస్తుంది. విసుగు చెంది ఇలా ఫ్లెక్సీ ఏర్పాటు చేశాను.

–ఆకవరం శ్రీనివాసాచారి, మోత్కూరు

బెల్ట్‌షాపులను అరికట్టాలి



ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టణంలో బెల్టు షాపు కాదు అని బోర్డు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కూల్‌డ్రింక్ షాపుల పేరుతో బెల్టు షాపులు నిర్వహిస్తున్న పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. అర్ధరాత్రి వేళ బెల్ట్ షాపుల్లో మద్యం తాగి వారు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని కోరుతున్నాం.

– పోచం సోమయ్య,
వినియోగదారుల సంఘం అధ్యక్షుడు, మోత్కూరు

సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

మోత్కూరు : సామాజిక సేవా కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ సొసైటీ ముందుండాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరు మండలం రెడ్‌క్రాస్ కమిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్‌క్రాస్ మండల కమిటీ అధ్యక్షుడిగా ఓ.సత్యనాథ్, ప్రధాన కార్యదర్శిగా మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడిగా ముప్ప వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా బుస్సా రవి, క్యాంపుల చైర్మన్ చేపూరి అనిల్, డైరెక్టర్లుగా చంద్రమౌళి, బాలెంల మధు, భాస్కరాచారి, చాడ మంజూల, పోచం ప్రవీణ్, డి.అశోక్, చేతరాశి అంజయ్య, ఎం.డీ.అహ్మద్, టి.ఉప్పలయ్య, గనగాని నర్సింహలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, గుండు ప్రసాద్, బీసు మత్స్యగిరి, కె.నర్సిరెడ్డి, కె.నర్సయ్య, వెంకన్న, రామచంద్రు గౌడ్, సుబ్రహ్మణ్యశర్మ, వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెమికల్ కంపెనీలు తరలించాలని వినతి



కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్ టీపీ నాయకులు

భువనగిరిటౌన్: బీబీనగర్ మండల కేంద్రంలోని కెమికల్ కంపెనీలను అక్కడ నుంచి తరలించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహర్ మాట్లాడుతూ.. బీబీనగర్ మండల కేంద్రంలో జనావాసాల్లో గల సాయిరాం ఆర్గానిక్స్, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ కంపెనీలు యథేచ్ఛగా జల, వాయు, భూమి కాలుష్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. దీంతో స్థానికులు వేలాది మంది అనారోగ్యాల బారిన పడుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి మూగజీవాలు కూడా కలుషిత నీటిని తాగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా నిబంధనలు పాటించని కెమికల్ కంపెనీలను ఇక్కడ నుంచి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు వాహేద్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆమేర్, యూత్ కార్యదర్శి రాకేష్, నాయకులు నవీన్, నేహాల్, లతీఫ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

బొమ్మలరామారం : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు సక్రమంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. హరితహారానికి నర్సరీలలోని మొక్కలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



రామన్నపేట : పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలను సోమవారం కనులపండువగా నిర్వహించారు. ఉత్సవాలకు మాజీఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. ఆయనవెంట సర్పంచ్ చిల్లర కైలాసం, ఎంపీటీసీలు మదూరి జ్యోతీ రామచందర్‌రావ్, ఎండీ రెహాన్, బత్తుల క్రిష్ణగౌడ్, గోదాసు పృద్వీరాజ్, జెల్లా వెంకటేశం, ఎండీ అక్రం, శంబాల వెంకటేశం, గొలుసుల ప్రసాద్, మోటె రమేష్, కొమ్ము శేఖర్, రాజు, వైద్యం సాయి, రమేష్, శ్రీనివాస్, పల్లపు రవి, కేశవదాసు ఉదయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, ఎంపీటీసీలు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, మల్లేశం పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలను సోమవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా జలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, ఉపసర్పంచ్ బుగ్గ భాగ్యలక్ష్మీభాస్కర్, వంగాల లావణ్యచంద్రమౌళి, గుండేటి లక్ష్మీనర్సింహ, సీస కవిత పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రాజాపేట : మండలంలోని జాల గ్రామంలో ఠాకూర్ శివ చరణ్ సింగ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివచరణ్ సింగ్ కుమారుడు ఠాకూర్ ప్రమోద్ సింగ్ వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఠాకూర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

జూన్ 4న ‘అలయ్–బలయ్’



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిట్టా బాలకృష్ణారెడ్డి

భువనగిరిటౌన్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా జూన్ 4న భువనగిరి పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారుల అలయ్–బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు. ఉదయం 10గంటలకు ప్రారంభయ్యే అలయ్–బలయ్ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు హాజరుకావాలని కోరారు. ఏ ఆకాంక్ష మేరకు రాష్ట్రం సాధించుకున్నామో అది నెరవేరలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. టీఆర్ఎస్ హయాంలో అన్ని రంగాలు విఫలమయ్యాయన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ అలయ్–బలయ్ కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిజాం పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతోళ్ల శ్యాంగౌడ్, చింతల లక్ష్మీనారాయణ, సోమరం శంకర్, బెల్లి చంద్రశేఖర్, రత్నపురం శ్రీనివాస్, కాడెం సాయిలు, పాశం శంకర్‌రెడ్డి, కొమ్ము భానుచందర్, సామల ప్రవీణ్‌రెడ్డి, ముద్దం సత్యం, వంగురి స్వామి, నవీన్ యాదవ్, బరిగే శంకర్, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఆధునిక డిజైన్లతో నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలి

రామన్నపేట : ఆధునిక డిజైన్లతో నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలని జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ అన్నారు. సోమవారం సిరిపురం చేనేత సహకార సంఘంలోని పారిశ్రామికులకు సబ్సిడీ నూలును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, పాలకవర్గసభ్యులు పున్న వెంకటేశం, అప్పం శ్రీనివాస్, మిర్యాల భాస్కర్, శ్రీరాములు, వెంకటనర్సు, లక్ష్మన్, శ్రీనాధం, సుశీలనర్సింహ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను హెచ్చుతగ్గులను సరి చేసుకోవాలి

చౌటుప్పల్ : ఆస్తి పన్ను హెచ్చు తగ్గులపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకుని సరి చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్నుల విషయంలో ఏడాది క్రితమే సీడీఎంఏకు లేఖ రాశామన్నారు. కొన్ని సవరణలు చేస్తూ పన్నును తగ్గించారన్నారు. మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పన్నులు తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు.

ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి : ఆశవర్కర్లకు కనీస వేతనం కింద రూ. 18వేలు ఇవ్వాలని కోరుతూ సోమవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆశవర్కర్లకు నిర్వహించే పరీక్షలను వెంటనే రద్దు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని డిమాండ్ చేస్తూ జూన్ 8న ప్రాథమిక ఆరోగ్యాల ముందు, 12న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాయ కృష్ణ, భాగ్య, లలిత, సంతోష, పుష్పా, అలివేలు, మల్లేశ్వరీ, ప్రమీల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగర్జనను విజయవంతం చేయాలి



వలిగొండ : వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

వలిగొండ : జూన్ 4న నిర్వహించనున్న సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బోడ సుదర్శన్ అన్నారు. సోమవారం మండలంలోని వేములకొండలో ప్రజాగర్జన సమావేశానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక యాదయ్య, ఎలగందుల అంజయ్య, బాలగొని సత్యనారాయణ,ఎల్లంకి మహేష్, కొయ్యగుర రాంమలు, యాస జనార్దన్ రెడ్డి,సుద్దాల సాయికుమార్,బత్తుల భిక్షపతి అంబటి అంజయ్య, నరిగే యాదయ్య పాల్గొన్నారు.

రాజాపేట : జూన్ 4న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా గర్జనకు సంబంధించిన పోస్టర్‌ను మండల కేంద్రంలో సోమవారం సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం , ఇంజ హేమలత, దయ్యాల సిద్దులు, బొద్దుల ఆదినారాయణ, నంద మల్లేశం, రచ్చ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉమాదేవి

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఎంపీపీ గుత్తా ఉమాదేవి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగాం గ్రామ పరిధిలో రోడ్డు నిర్మాణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు పనులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీటీసీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య సమావేశంలో ప్రస్తావించారు. గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించేలా చూడాలని గుజ్జ గ్రామ సర్పంచ్ యాదవరెడ్డి కోరారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ రాములు, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎంపీఓ నర్సింహారావు, ఏఓ ఉమారాణి, ఏఈ అనూష, ఎంపీఎం యాదయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట: పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999 – 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు జయమోహనాచార్యులు, విద్యావతి, కృష్ణవేణి, రవీందర్‌లను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సందడి చేశారు. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థులు మిట్ట లింగం, బాలరాజ్, నరేష్, ప్రతాప్ రెడ్డి, నదీమ్, కుమార్, రవి, జగదీష్, నాగేందర్, గణేష్, కృష్ణంరాజు, రామకృష్ణ, సుధాకర్, రాజు, శాంతి కుమార్, భిక్షపతి పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మైలుగాని సిమ్మయ్యకు నివాళి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మైలుగాని సిమ్మయ్య యాదవ్ సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాలనర్సింహ, ఉపసర్పంచ్ లింగస్వామియాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్ ఉన్నారు.

బొమ్మ బాలకిషన్‌కు..

యాదగిరిగుట్ట: సీపీఐ సీనియర్ నాయకుడు బొమ్మ బాలకిషన్ సోమవారం మృతి చెందాడు. బాలకిషన్ మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బబ్బూరి నాగయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, సయ్యద్ బాబా, బబ్బురి శ్రీధర్, జానకిరాములు, కిష్టయ్య, వీరస్వామి ఇస్మాయిల్, వెంకటేష్, రాములు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి

మోత్కూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కంటే ముందు ప్రజాసమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం కొంపెల్లి గంగయ్య అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాటాడారు. సమావేశంలో పిట్టల చంద్రయ్య, సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, గంగయ్య, సైదులు, యాదగిరి ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల–కుంట్ల గూడెం గ్రామాల పరిధిలోని ఈదులవాగుపై కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ఆమె వెంట వార్డు సభ్యులు మద్దోజు అరుణ, పిల్లలమర్రి లలిత తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలోని నర్సరీని సోమవారం ఎంపీడీఓ కారం ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని శ్రీకనక దుర్గామాత ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే గొంగిడి సునీత పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, కొలుపుల హరినాథ్, బేతి రాములు, జెల్లి నర్సింహులు, పత్తి వెంకటేష్ పాల్గొన్నారు.

మత్స్యగిరి ఆలయంలో కంచర్ల రామకృష్ణారెడ్డి..

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, గౌరిపెల్లి సంతోష్ రెడ్డి, ఎమ్మె లింగ స్వామీ, పోలేపాక సత్యనారాయణ, పల్లెర్ల రామ్ చెంద్రమ్, కుమార్ , కాదిగల్ల లింగయ్య, మోహన్ పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో అన్నదానం

ఆలేరురూరల్ : శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఉత్తరనక్షత్రం సందర్భంగా సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో అయ్యప్ప స్వామి భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మొరిగాడి వెంకటేష్, చంద్రమౌళి, పాశికంటి శ్రీనివాస్, నాగరాజు, హరీష్, సిద్దులు, కుమారస్వామి, నాగరాజు, రాజు, రవి, బద్రీనాథ్, ఉపేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో..

భువనగిరి : పట్టణంలోని శ్రీ పచ్చల కట్టసోమేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో ఆలయం కమిటీ చైర్మన్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ డీఎస్ చారి, పూజారి నాగరాజు, రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన నమిలె సాయి తేజ కుటుంబాన్ని సోమవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోచయ్య, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

భువనగిరిటౌన్ : మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా నాయకుడు దాసరి పాండు, కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మతోన్మాదం, కార్మికులపై ప్రభావం అనే అంశంపై జిల్లా కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు. సెమినార్ లో మాయ కృష్ణ, భాగ్య, లలిత, రంగ సంతోష, పుష్ప, అలివేలు, ప్రమీల,సుజాత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వడ్డెర సంఘం నాయకులు

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన వడ్డెర సంఘం నాయకులు సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిప్రతం అందజేశారు.

ఎస్.ఎన్.చారికి సన్మానం

మోత్కూరు : విశ్వకర్మ లెజండరీ అవార్డు అందుకున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా డైరెక్టర్ ఎస్.ఎన్.చారిని సోమవారం మోత్కూరులో ఆ సొసైటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, జిల్లా డైరెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీసు మత్స్యగిరి, సత్యనాథ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు..

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో మేడే ముగింపు వేడుకలను సోమవారం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్మికులను సన్మానించారు. రేఖల లక్ష్మమ్మ జానకి రామయ్య జ్ఞాపకార్థం 5 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బాల రాజు, స్వామి, శ్రీశైలం రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు రూ. 10 వేల పింఛన్ ఇవ్వాలన్నారు కార్యక్రమంలో కొమురమ్మ, ఎదురుగట్ల రవి, సోలామితి, రాములు తదితరులు పాల్గొన్నారు.